

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 14, మే 2024 పేజీలు: 04

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

## సంగారెడ్డిలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు..

ఉమ్మడి మెదక్ ప్రతినిధి భామిని రఘుపతి (నేటి ఫోకస్ న్యూస్) మే13:

**ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా** ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నేటి ఫోకస్ న్యూస్ తో తెలిపారు. సంగారెడ్డి జిల్లా కలిమేముల గ్రామంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. అదేవిధంగా కంది మండలంతో పాటు కాశీపూర్ గ్రామంలో ప్రజలు ఓటును వినియోగించుకున్నందుకు బారులు తీరారు. ఆయా పార్టీల నేతలు ఓట్ల సరళి పెంచేందుకు ఓటర్ల దగ్గరికి వెళ్లి నేరుగా పోలింగ్ కేంద్రాల దగ్గరికి తీసుకువచ్చి ఓటు వేయించడం జరిగింది. జిల్లాలో ఎక్కడ కూడా ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.


















# కౌన్సిలర్ రాధాకృష్ణకు కన్నీటి వీడ్కోలు

- అంతిమయాత్రలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి మల్లు రవి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి
- సంతాపం తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి
- కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ మేరకు పార్టీలకు అతీతంగా ప్రముఖ నాయకులతో పాటు అన్ని వర్గాల నాయకులు శ్రేయోభిలాషులు రాధాకృష్ణ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి సంతాపం తెలిపారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, శాసన సభ్యులు మేఘారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాసగౌడ్‌లు సంతాపం తెలిపి అంతిమయాత్రలో పాడే మోశారు. అలాగే స్మశాన వాటిక దగ్గరికి వెళ్లి చివరి సారిగా మట్టి వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డిలు రాధాకృష్ణ భౌతిక కాయం పై పుష్పగుచ్ఛం నుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ కోసం పరితపిస్తూనే ప్రజా ప్రతినిధిగా ఎన్నుకున్న ప్రజల కోసం కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడేవాడని వారు గుర్తు చేసుకున్నారు. రాధాకృష్ణ లేని లోటు కాంగ్రెస్‌కి తీరని లోటుగా కాంగ్రెస్ పెద్దలు అభివర్ణించారు. కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, కౌన్సిలర్లు వెంకటేష్, బ్రహ్మం చారి, తదితరులు పాల్గొన్నారు.






# మంగంపల్లిలో ఓటు వేసిన ఎమ్మెల్యే దంపతులు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శారద దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దమందడి మండలం మంగంపల్లికి చెందిన వారు తమ స్వగ్రామానికి వెళ్లి సోమవారం క్యూ లైన్ లో నిల్చుని సాధారణ ప్రజల వలె ఓటు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలవడం ఖాయమైందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతోపాటు కేంద్రంలో కూడా కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గానికి అధిక నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# హబ్సిగూడలో ఓటు హక్కు వినియోగించుకున్న మల్కాజ్గిరి బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి

- కాప్రా డివిజన్ ఆదిత్య నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- రామంతపూర్ కార్డినల్ స్కూల్ రామ్ శంకర్ నగర్‌లో ఓటు వినియోగించుకున్న రామంతపూర్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో మల్కా జ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు ఉప్పల్ నియోజక వర్గ పరిధిలో ఉన్న హబ్సిగూడ డివిజన్ పరిధిలో శ్రీ సాయి స్కూల్‌లో క్యూ లైన్‌లో నిలబడి సాధారణ ఓటర్ల మాదిరిగానే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా డివిజన్ ఆదిత్య నగర్ లోని విజయ హై స్కూల్ 43లో తన ఓటు హక్కును విని యోగించుకున్నారు. రామంతపూర్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్ రామ్ శంకర్ నగర్ లో కార్డినల్ స్కూల్లో ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ఖఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించడానికి కష్టపడ్డ ప్రతి ఒక్క బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు అలాగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.





## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే

# నల్లమోతు భాస్కరరావు కుటుంబం



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 13:** మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని డవ్ హిల్ పాఠశాల నందు తమ ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు ఈ సందర్భంగా మీడియా మిత్రులతో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ఓటు హక్కు కలిగిన ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును సకాలంలో వెళ్లి వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. మేము ఓటు హక్కు వినియోగించు కున్నాము. మీరు కూడా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు ఒక హక్కే కాదు ఆయుధం కూడా ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలని, ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అన్నారు.



## కంచర్ల గెలుపునకు బీఆర్ఎస్ శ్రేణుల

# సమిష్టి కృషి అనిర్వచనీయం

◆ నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 13:** నల్లగొండ పార్లమెంట్ బి.ఆర్.ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి గెలుపు కోసం మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ శ్రేణులు నిర్వహించిన కృషి అనిర్వచనీయమని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. కంచర్ల కృష్ణా రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి ప్రచారం ముగిసే తేదీ నాటికి బి.ఆర్.ఎస్ శ్రేణులు మిర్యాలగూడ నియోజకవర్గంలోని గడపగడపకు వెళ్లి కె.సి.ఆర్ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించాయని అన్నారు. నమూనా బ్యాలెట్ పేపర్ ను కార్యకర్తలు ప్రదర్శించి అవగాహన కల్పించారని భాస్కర్ రావు తెలిపారు. బి.ఆర్.ఎస్ క్యాడర్ లో జోష్ నింపేందుకు గులాబీ దళపతి కె.సి.ఆర్ శ్రీకారం చుట్టిన పోరుబాట కార్యక్రమం, రోడ్డు షో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచే ప్రారంభం కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మిర్యాలగూడ లో కె.సి.ఆర్ చేపట్టిన రోడ్డు షో గులాబీ శ్రేణుల్లో నయా జోష్ నింపిందన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు. మిర్యాలగూడ లో బి.ఆర్.ఎస్ క్యాడర్ స్ట్రాంగ్ గా ఉన్నదని భాస్కర్ రావు అన్నారు. ప్రతీ కార్యకర్తకు గులాబీ జెండా కొండంత అండగా నిలుస్తున్నదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసిన ఓటరు మహాశయులకు, దాదాపు రెండు నెలలకు పైగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న నేతలకు, కార్యకర్తలకు భాస్కర్ రావు ధన్యవాదములు తెలిపారు.

# పోలింగ్ పర్యవేక్షణ

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 13:** ఈ రోజు మిర్యాలగూడ నియోజవర్గం యాద్గారిపల్లి గ్రామంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, బి.సి సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత.



## మిర్యాలగూడ పట్టణ ప్రజలందరికీ

# ధన్యవాదాలు

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 13:** నల్గొండ పార్లమెంటరీ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఎన్నికల ప్రచారం మొదలైన నాటి నుండి నేటి వరకు పెద్దలు గౌరవనీయులు మిర్యాలగూడ శాసనసభ్యులు టైగర్ శ్రీ బత్తుల లక్ష్మ రెడ్డి అదేశాల మేరకు కుందూరు రఘు వీర్ రెడ్డి అన్న గెలుపు కోసం ఒకవైపు కష్టపడుతూ మరొకవైపు రాజ్యాంగం రక్షించబడాలంటే, ప్రజాస్వామ్యం కాపాడబడాలంటే, అనగారిన వర్గాలు హక్కులను పొందాలంటే, శ్రీ కుందూరు రఘువీర్ అన్ననే గెలవలని రేయి, పగలు కష్ట పడి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బి.యల్.ఆర్ బ్రదర్స్ కు, శ్రేయోభిలాషులకు అదేవిధంగా హస్తం గుర్తు కు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా మనం ఒకసారి ఓటింగ్ సరళిని పరిశీలిస్తే విజయం మనదే అని అర్థమవుతుంది. ఏది ఏమైనా ఫలితాలు వెలువడేంత వరకు క్రమశిక్షణతో ఓపికగా వేచి ఉందామని తెలుపుతూ మరొకసారి నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేసిన వారందరికీ కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు మీ నూకల వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు.

